Inauguration of One day National Seminar on

# Ratnakaravarni Mattu Kumaravyasa: Samskrutika Anusandhana

తేది: 07.01.2020

ద్రావిడ విశ్వవిద్యాలయం తులనాత్మక ద్రావిడ సాహిత్యం మరియు తత్త్వశాస్త్ర శాఖ, మహాకవి రత్నాకరవర్ని పీఠం మంగళూరు విశ్వవిద్యాలయం, కుమారవ్యాస అధ్యయన పీఠం, బెంగళూరు విశ్వవిద్యాలయం వారి సంయుక్త ఆధ్వర్యంలో **"రత్నాకరవర్ని మత్తు కుమారవ్యాస: సాంస్కృతిక అనుసంధాన"** అన్న అంశంపై ఒక్క రోజు జాతీయ సదస్సును వర్సిటీ ఎమెనో భవనంలో మంగళవారం జరిగింది.

సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కీలకోపన్యాసం బెంగళూరు విశ్వవిద్యాలయానికి చెందిన **కన్నడ అధ్యయన కేంద్ర పూర్వ సంచాలకులు, ప్రముఖ రచయిత ఆచార్య బసవరాజు కల్గుడి** మాట్లాడుతూ... ప్రముఖ కవి రత్నాకరవర్ని రాసిన కర్ణాటక భారత కథా మంజరి 15, 16వ శతాబ్దాల కాలంలో కన్నడ సమాజంలోని రాజకీయ వాదాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. అదేవిధంగా సమకాలీన కాలంలో ఆంధ్ర ప్రాంతంలోని బెమ్మెర పోతనామాత్యులు రత్నాకరవర్ని ఇద్దరూ తమ రచనల ద్వారా భాగవతాన్ని ప్రచారం చేసినవారేనని శైవతత్త్వాన్ని ప్రకటించిన వారేనని తెలిపారు. బహమనీల దండయాత్రలను నాటి సమాజం ఎదుర్కోవడానికి వీరి రచనలు ఎంతగానో ఉపకరిస్తాయని అన్నారు. అలాగే 14వ శతాబ్దంలో తమిళ కవి విల్లిపుత్తర్ రచించిన విల్లి భారతం కూడా హింసాయుతమైనటువంటి ఆనాటి సమాజాన్ని తెలియపరుస్తుందని అన్నారు. అదేవిధంగా రత్నాకరవర్ని తన గ్రంథంలో నారాయణుడిని వీరనారాయణుడిగా చిత్రీకరించడం ద్వారా ఆనాటి ప్రజలను విదేశీ దండయాత్రలను ఎదుర్కోవడానికి సన్నద్ధం చేస్తూ సమాజంలో జాతీయతా భావాన్ని తన కవిత్వం ద్వారా చాటి చెప్పారన్నారు.

ఈ సదస్సుకు ప్రత్యేక అతిథిగా విచ్చేసిన **విశ్వవిద్యాలయ కులసచివులు ఆచార్య టి.అనురాధ** గారు మాట్లాడుతూ... మహాకవి రత్నాకరవర్ని పీఠం మంగళూరు విశ్వవిద్యాలయం, కుమారవ్యాస అధ్యయన పీఠం, బెంగళూరు విశ్వవిద్యాలయం మరియు తులనాత్మక ద్రావిడ సాహిత్యం మరియు తత్త్వశాస్త్ర శాఖ, ద్రావిడ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించడం ద్వారా తులనాత్మక అధ్యయనాలకు ద్రావిడ విశ్వవిద్యాలయం పెద్ద పీఠ వేస్తుందన్నారు.

ఈ సదస్సుకు విశిష్ట అతిథిగా విచ్చేసిన **కర్ణాటక గణక పరిషత్తు అధ్యక్షులు ఆచార్య నరసింహం** గారు మాట్లాడుతూ... 14వ శతాబ్దానికి చెందిన కుమార వ్యాస నిష్ణాతులన్నారు. వీరి గ్రంథం కుమారవ్యాస గ్రంథాన్ని డిజిటలైజ్ చేయడానికి కర్ణాటక గణక పరిషత్తు 15 మంది పండితుల ద్వారా ఆరు సంవత్సరాలు కృషి చేసి గమక శైలిలో సిడిని విడుదల చేసిందన్నారు. బమ్మెర పోతన ఆంధ్రమహాభారతాన్ని కన్నడ భాషలోకి అనువాదం చేసినట్లు తెలిపారు. ప్రాచీన సాహిత్యాన్ని ఇతర భాషల్లోకి అనువాదం చేయడం ద్వారా మన సంస్కృతి యొక్క విశిష్టతను తెలుసుకోగలమని తెలిపారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన **డీన్, సదస్సు సంచాలకులు ఆచార్య ఎన్.సుశీల** గారు మాట్లాడుతూ... తులనాత్మక అధ్యయనాల ద్వారా సాంస్కృతిక అనుసంధానం సాధ్యమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా కులసచివులు విచ్చేసిన అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుమ్‌కూరు విశ్వవిద్యాలయానికి చెందిన డా.గంగాధరయ్య, మంగళూరు విశ్వవిద్యాలయం డా.సోమన్న, ద్రావిడ విశ్వవిద్యాలయం ఆచార్య శారద, బోధనా సిబ్బంది, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.


DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam, Andhra Pradesh
Department of Comparative Dravidian Literature and Philosophy
Mahakavi Ratnakaravarni Adhyayana Peeta, Mangalore University, Karnataka.
Kumaravyasa Adhyayana Peeta, Tumkur University, Karnataka.
One-Day National Seminar on
Ratnakaravarni Mattu Kumaravyasa:
Samskrutika Anusandhana
Guest of Honour
Prof. Hanumantharayappa
Kuppam.
Prof.Somanna
Dr.P.M.Gangadharaiah


DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam, Andhra Pradesh
Mahakavi Ratnakaravarni Adhyayana Peeta, Mangalore University,
Kumaravyasa Adhyayana Peeta, Tumkur University, Karnataka.
One-Day National Seminar on
Ratnakaravarni Mattu Kumaravyasa:
Samskrutika Anusandhana
Seminar Hall, Emeneau House
Prof. Narasimha Murthy
Prof.Somanna
Dr.P.M.Gangadharaiah